# సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం ....1-2-80

ఈరోజు విశేషంగా భావం గల పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎంత భావం గలవారో అంత భాగ్యం గలవారు కూడా. అటువంటి భాగ్యవంతులైన పిల్లలను కలుసుకునేటందుకు భాగ్యవిధాత తండ్రి వచ్చారు. బాప్‌దాదా దగ్గర పిల్లలందరి యొక్క భావన, స్నేహం మరియు సేవాచార్ట్ ఉంటుంది. ఈ పాత ప్రపంచంలో సైన్యాధికారి దగ్గర తన స్థానం మరియు సైన్యం యొక్క చార్ట్ లేదా పటం ఎలాగైతే ఉంటుందో అదేవిధంగా బాబా దగ్గర కూడా సేవాస్థానాలు మరియు సేవాధారుల యొక్క చార్ట్ లేదా పటం ఉంటుంది. ఆ చార్ట్ ద్వారా ప్రతి సేవాస్థానం మరియు సేవాధారుల యొక్క సేవావిధి మరియు పురుషార్థం యొక్క వేగం రెండింటినీ ఒకేచోట ఉంటూ చూస్తుంటారు. రోజంతటిలో ప్రతీ ఒక్కరి యొక్క స్థితులు ఏయే విధంగా మారుతున్నాయో లేదా ఏకీరస స్థితి ఉంటుందో ఆ రకరకాల స్థితుల యొక్క సాక్షాత్కారం స్పష్టంగా అవుతూ ఉంటుంది. సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం అంతా ఏ శక్తి ఆధారంగా జరుగుతుంది? ఇక్కడైతే రకరకాల సాధనాల ద్వారా పనులు జరుగుతాయి; సత్యయుగంలో అయితే విశేషంగా అణుశక్తి ద్వారా జరుగుతాయి అదేవిధంగా సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం ఏవిధంగా జరుగుతుంది? ఏ శక్తి ఆధారంగా జరుగుతుంది మరియు ఏవిధంగా జరుగుతుందో తెలుసా? ప్రకాశలోకం అది, ఆ ప్రకాశలోకంలో పనులు దేని ఆధారంగా జరుగుతాయి? ప్రకాశం ఆధారంగానే లేక వేరే ఆధారంగానా? ఈరోజు పేపర్స్ పరిశీలించారు లేదా ఈరోజు పిల్లలు ప్రత్యక్షమయ్యారు, ఇలా రకరకాల కార్యవ్యవహారాలన్నీ ఎలా జరుగుతాయి?

సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారాలు ఏవిధంగా జరుగుతాయి మీరు చెప్పండి (కర్ణాటక వారిని ఉద్దేశించి) దేని ఆధారంగా జరుగుతాయి? ఇక్కడ కరెంట్ పోతే ఇతర సాధనాల ద్వారా కార్యవ్యవహారాన్ని నడిపిస్తారు కదా, ఇక్కడైతే జనరేటర్ ఉంటుంది, జనరేటర్ ద్వారా కరెంట్ వస్తుంది, అక్కడ ఏముంటుంది? ఏ శక్తి ద్వారా కార్యవ్యవహారం జరుగుతుంది? ఆకారం సాకారాన్ని ప్రేరేపిస్తుందా లేక సాకారం ఆకారాన్ని ప్రేరేపిస్తుందా? చెప్పండి ఎలా జరుగుతుందో! సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారాలన్నీ విశేషంగా శుద్ధ సంకల్పాల ఆధారంగా జరుగుతాయి. బ్రహ్మ సంకల్పం ద్వారా సృష్టిని రచించాడు అనే మహిమ ఉంది కదా! అలాగే సంకల్పం చేశారు మీరు ప్రత్యక్షం అయ్యారు. ప్రత్యక్షం మరియు గుప్తం యొక్క ఆట. రూపురేఖ – సైగలు కానీ విశేషంగా ఆకారి రూపం యొక్క కార్యవ్యవహారం అంతా మనోబలం అనండి లేదా సంకల్పం అనండి వీటి ఆధారంగానే జరుగుతాయి. బాప్‌దాదా సంకల్పం అనే స్విచ్ వేస్తే అంతా ప్రత్యక్షమవుతుంది. సైనికులు వైర్‌లెస్ ద్వారా దూరదూరాల వరకు కార్యవ్యవహారాలను నడిపిస్తారు కానీ ఇక్కడైతే వైస్‌లెస్ అంటే నిర్వికారి స్థితి యొక్క శక్తి ద్వారా కనెక్షన్ జోడించగలరు. బుద్ధియోగం పూర్తి పరిశుద్ధంగా ఉండాలి. సూక్ష్మవతనం వరకు సంకల్పం చేరాలంటే లోతైన మరియు సర్వ సంబంధాల యొక్క సారవంతమైన స్మృతి అవసరం. ఇది అన్నింటికంటే శక్తివంతమైన తీగ. దీని మధ్యలో మాయ ప్రవేశించలేదు. అక్కడ బాప్‌దాదాలకు చాలా వెలుగు ఉంటుంది. ఇక్కడి ప్రపంచంలా కాదు (ఆ సమయంలో మాటిమాటికి కరెంట్ వస్తూ పోతూ ఉంది) కల్పమంతటిలో ఈ సమయంలోనే సూక్ష్మవతనం ఉంటుంది. కనుక సూక్ష్మవతనం యొక్క వెలుగు కూడా ఈ సమయంలోనే ఉంటుంది. ఆ తర్వాత స్వర్గం యొక్క వెలుగు మీ కోసం.

Created by Universal Document Converter

(ఇక్కడ కూర్చుని ఉండగానే సూక్ష్మవతనాన్ని అనుభవం చేసుకోగలమా? అని అడిగారు) అనుభవం అయితే పిల్లలే చేసుకోగలరు. ఈ వతనం ఉన్నదే పిల్లల కొరకు. మరే ఇతరాత్మలు సూక్ష్మవతనాన్ని అనుభవం చేసుకోలేరు ఎందుకంటే దీనితో బ్రహ్మ మరియు బ్రాహ్మణులకే సంబంధం ఉంది. భక్తులు విశేషంగా ఏదో విశేష దృశ్యాన్ని సాక్షాత్కారం చేసుకోగలరు కానీ సూక్ష్మవతనం మన ఇల్లు, బ్రహ్మాబాబా యొక్క స్థానం అంటే మన స్థానం కూడా. సూక్ష్మవతనపు పద్ధతుల యొక్క అనుభవం, కలుసుకునే అనుభవం, సంతోషకర అనుభవం బ్రాహ్మణులే చేసుకోగలరు.

## భాగ్యవిధాత తండ్రి మరియు భాగ్యశాలి పిల్లలు ....4-2-80

ఈరోజు జ్ఞానదాత, భాగ్యవిధాత తండ్రి తన పిల్లల యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు. సర్వ శ్రేష్ట ఆత్మల యొక్క భాగ్యం ఎంత శ్రేష్టమైనది మరియు ఏవిధంగా శ్రేష్టమైనది? మీరు బాబా పరిచయాన్ని ఇచ్చేటప్పుడు ముఖ్యంగా ఆరు విషయాలు చెప్తారు; వాటి ద్వారా బాబా పరిచయాన్ని స్పష్టం చేస్తారు. ఆ ఆరు విషయాలను తెలుసుకుంటే ఆత్మ శ్రేష్ట పదవిని పొందగలదు. వర్తమానం మరియు భవిష్యత్తు రెండింటిలో సర్వ ప్రాప్తులకు అధికారి కాగలదు. అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల యొక్క భాగ్యాన్ని ఆరు విషయాల ఆధారంగా చూస్తున్నారు. ఆ ఆరు విషయాల గురించి బాగా తెలుసా?

1. శ్రేష్టాత్మలైన మీ పేరు యొక్క భాగ్యం – మీ పేరుని ఇప్పటికీ కూడా విశ్వంలోని ఆత్మలు వర్ణన చేస్తున్నాయి. బ్రాహ్మణులకు పిలక ఉంటుంది. బ్రాహ్మణులైన మీ పేరు మీద ఈనాటి నామధారి బ్రాహ్మణులు ఇప్పటికీ ఈ అంతిమ సమయం వరకు కూడా శ్రేష్టంగా పిలవబడుతున్నారు. చేసే పని మారిపోయింది కానీ పేరు యొక్క గౌరవం మాత్రం లభిస్తూనే ఉంది. అదేవిధంగా మీ పేరు – పాండవసేన. ఇప్పటికీ కూడా ఈ పేరుతో మానసికంగా బలహీనంగా ఉన్న ఆత్మ స్వయంలో ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది ఎలాగంటే పంచ పాండవుల వలె భగవంతుని తోడు ద్వారా విజయీ అవుతాం అని. పాండవులు కొద్దిమందే అయినా కానీ పర్వాలేదు, పాండవులు అంటే సదా విజయీలు ఆవిధంగా మేము కూడా విజయం పొందగలం అనుకుంటారు. అదేవిధంగా మరో పేరు – గోపగోపికలు. ఈనాటికీ కూడా గోపగోపికలను మహిమ చేస్తూ సంతోషంలోకి వచ్చేస్తారు. ఆ పేరు వింటూనే ప్రేమలో లవలీనం అయిపోతారు. ఈవిధంగా మీ పేరుకి కూడా భాగ్యం ఉంది.

రూపం యొక్క భాగ్యం – శక్తుల రూపంలో ఇప్పటికీ కూడా భక్తులు మీ దర్శనం కోసం శీతోష్ణములను సహిస్తారు. ఇక్కడైతే మీరు విశ్రాంతిగా ఉన్నారు. అక్కడైతే ఆకాశం మరియు భూమికి మధ్యలో నిల్చుని నిల్చుని తపస్సు చేస్తారు. ఇలా శక్తుల రూపంలో లేదా దేవీదేవతల రూపంలో పూజలందుకునే భాగ్యం మీది. రెండు రూపాలుగా పూజ్యులు అవుతున్నారు. ఈవిధంగా మీ రూపానికి మహిమ మరియు పూజ ఉన్నాయి. విశేషంగా పూజయే భాగ్యం.

మీ గుణాల యొక్క భాగ్యం – మీ గుణాలను ఈనాటికీ కీర్తనల రూపంలో వర్ణిస్తున్నారు. మీ గుణాల భాగ్యం యొక్క ప్రభావంతో వర్ణించినవారికి కూడా అల్పకాలికంగా శాంతి, సంతోషం,


Created by Universal Document Converter